



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 29TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 208 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 29 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 208 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

**హైదరాబాద్, అక్టోబర్28** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించు కుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# మొంథా బీభత్సం..

- 7 జిల్లాల్లో కల్లోలం
- గాలులు, వర్షాలతో కుదిపేసిన తుఫాన్
- అర్ధరాత్రి సమయానికి తీరం దాటిన 'ముప్పు'
- బందరు వద్ద 100 కిలోమీటర్ల వేగంతో గాలులు
- పలు తీర గ్రామాల్లో అలుముకున్న చీకట్లు
- ప్రభావిత ప్రాంతాల్లో కుప్పకూలిన వృక్షాలు
- గోదావరి జిల్లాల్లో చెట్లు కూలి ఇద్దరు మృతి.. నెల్లూరు జిల్లాలో వాగులో ఒకరి గల్లంతు
- పలు జిల్లాల్లో పంటలను ముంచిన తుఫాను
- కావలిలో 22, ఉలవపాడులో 17 సెం.మీ. వర్షం
- రాష్ట్రంలో నేడూ కొనసాగనున్న భారీ వర్షాలు
- పలు జిల్లాలకు ఆకస్మిక వరదల హెచ్చరిక
- పునరావాస కేంద్రాలకు 75 వేల మంది
- వేగంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు



అమరావతి,అక్టోబర్28((అక్షరం న్యూస్)

తీవ్ర తుఫాన్ మొంథా బీభత్సం సృష్టించింది! హోరుగాలులు, జోరు వానలతో వణికించింది! మంగళవారం అర్ధరాత్రి తర్వాత తీరం దాటింది. ఈ సమయంలో 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయి. అప్పుడప్పుడు వాయువేగం 110 కిలోమీటర్లకూ చేరింది. తీవ్ర తుఫాన్ కారణంగా మంగళవారం తీర ప్రాంతమంతా రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ప్రధానంగా ఏడు జిల్లాల్లో పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. భారీ వృక్షాలు కూకటివేళ్లతో సహా కూలిపోయాయి. తీవ్ర గాలుల తీవ్రతకు కరెంటు స్తంభాలు పడిపోవడంతో కృష్ణా జిల్లా తీర ప్రాంతమంతా అంధకారం అలుముకుంది. తుఫాన్ ప్రభావంతో కోస్తాలోని అనేక ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. ఇవి బుధవారం తెల్లవారుజాము వరకూ కొనసాగుతాయి. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం, పశ్చిమ గోదావరి నుంచి నెల్లూరు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తాయని హెచ్చరిక జారీచేశారు. కోస్తా జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ మెసేజ్ జారీచేసింది.

### కడలి కల్లోలం...

మంగళవారం మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. కమ్ముకొచ్చిన మేఘాలతో చీకట్లు అలుముకున్నాయి. వానకు గాలులు కూడా తోడయ్యాయి. తుఫాన్ ప్రభావంతో సముద్ర తీర ప్రాంతాల్లో 50 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో వీసిన గాలులతో తీరప్రాంతవాసులు భయాందోళనకు గురయ్యారు. గాలులకు చాలాప్రాంతాల్లో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉండటంతో శ్రీకాకుళం జిల్లాపై తుపాను తీవ్ర ప్రభావం చూపింది. మంగళవారం జిల్లా అంతటా వర్షం కురుస్తూనే ఉంది. ఒడిశా నుంచి వస్తున్న వరదతో మహేంద్రతనయ, బహుదా, వంశధార, నాగావళి నదులు ఉధృతంగా ప్రవహించాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. విజయనగరం జిల్లా అంతటా ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నాయి.

### దక్షిణ కోస్తాలో..

ఒకవైపు ఈదురు గాలులు, మరోవైపు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో ప్రకాశం జిల్లా ఒంగోలుతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కులు వరద వస్తుండగా 4గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. బాపట్ల జిల్లాలో నిజాంపట్నం దగ్గర సముద్రం 150 మీటర్లు ముందుకొచ్చింది.

### తీరం దాటిన చోట గందరగోళం

మొంథా తుఫాను నిర్దిష్టంగా ఎక్కడ తీరాన్ని తాకింది... ఎక్కడ దాటిందనే అంశంపై పలురకాల అంచనాలు వెలువడ్డాయి. అది కాకినాడకు దక్షిణాన మచిలీపట్నం-కళింగపట్నం మధ్య యానాం వద్ద తీరాన్ని తాకినట్లు విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం స్పష్టం చేసింది. యానాం-నర్సాపురం మధ్య అంతర్వేది సమీపంలో తీరం దాటిందని కొందరు చెబుతుండగా..

➤ మిగతా 2వ పేజీలో..



## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

- అధికారంలోకి రాగానే అమలు
- బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల
- మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

పాట్నా,అక్టోబర్28 (అక్షరం న్యూస్)

బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని

➤ మిగతా 2వ పేజీలో..

## విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

➤ మిగతా 2వ పేజీలో..

# మావోయిస్టులకు భారీ దెబ్బ

- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

**హైదరాబాద్, అక్టోబర్28** (అక్షరం న్యూస్)

మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో్ర ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ట్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు

➤ మిగతా 2వ పేజీలో..

# హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పోన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్



**హైదరాబాద్, అక్టోబర్28** అక్షరం న్యూస్)

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని

➤ మిగతా 2వ పేజీలో..

## తుపాన్ ప్రభావంపై మంత్రి లోకేశ్ ఆరా

**ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి వివరాలు సేకరణ**

**అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అండగా ఉండాలని సూచన**

**అమరావతి, అక్టోబర్28 :** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేతస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు. మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం**

**ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు**

**ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే**

**సినీకార్మిక సంఘం సన్మాన సభలో సింఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్28 :** ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

**కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశం**

**న్యూఢిల్లీ, అక్టోబర్28 :** 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు. తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశర చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వేళల్లో సత్వరం స్పందించాలన్నారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

**మొదటిపేజీ తరువాయి..** మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

## వర్షపునీటిలో మునిగిన గిరిజన కాలనీ

**నెల్లూరు, అక్టోబర్28 :** కోవూరు మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం చంద్రశేఖరపురం గిరిజన కాలనీ వర్షపు నీటితో మునిగి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా కాలనీ మొత్తం మడుగులా మారిపోయింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు లబోదిబో మంటున్నారు. చిన్నారులు, వృద్ధులు నీటిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్థానికులు చెబుతూ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి. నీరు వెళ్లే దారులు లేకపోవడం వల్ల మా ఇళ్లు ఎప్పుడూ మునుగు తున్నాయి. అధికారులు ఒక్కసారి వచ్చి చూస్తే చాలు మా కష్టాలు అర్థమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

➤ మొదటి పేజి తరువాయి

పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మొంథా బీభత్సం..

➤ మొదటి పేజి తరువాయి

. మచిలీపట్నం - హంసలదీవి మధ్య తీవ్ర తుఫాన్ తీరం దాటిందని మరొకరు చెప్పారు. మొత్తానికి... మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు తుఫాను తీరాన్ని తాకింది. ఆ తర్వాత కొన్ని గంటలపాటు తీరాన్ని దాటే ప్రక్రియ కొనసాగింది.

### నేడూ భారీ వర్షాలు...

మొంథా తుఫాన్ తీరం దాటిందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. కాకినాడకు 90 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 90 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 220 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తీవ్ర తుఫాన్ క్రమంగా బలహీన పడుతుందని తెలిపింది. దీని ప్రభావంతో బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలుబీ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించింది.

22 జిల్లాలు..403 మండలాలు

### తుఫాన్ ప్రభావంపై ప్రభుత్వ అంచనా

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 403 మండలాలపై మొంథా తుఫాన్ ప్రభావం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దానికి తగినట్టే చర్యలు తీసుకుంటున్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు జిల్లాలను మినహాయిస్తే తక్కిన రాష్ట్రమంతా ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,204 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. 75,802 మందిని ఈ కేంద్రాలకు తరలించారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 38వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని ప్రాథమికంగా అంచనా. 1.38లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలు కూడా ప్రభావితం అయినట్లు ప్రభుత్వం అంచనా వేసింది.

### తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం

మొంథా తుఫాన్ ప్రభావంతో తిరుమలలో మంగళవారం ఒకవైపు ఎడతెరిపిలేని వర్షం, మరోవైపు చలిగాలులతో భక్తులు అవస్థలు పడ్డారు. వేకువజాము నుంచి అర్ధరాత్రి వరకు ఈదురుగాలులతో వాన కురిసింది. వానల వల్ల భక్తుల రద్దీ కూడా తగ్గింది. దర్శనం కోసం 18 కంపార్టుమెంట్లలోనే భక్తులు వేచిఉన్నారు. వీరికి టీటీడీ వేడివేడి అన్నప్రసాదాలు, పాలు అందిస్తోంది. తిరుమలలో స్థానికులు నివాసముండే బాలాజీనగర్ మూడోలైన్‌లో గాలులకు ఓ భారీ వృక్షం పక్కనే ఉన్న ఇళ్లపై వాలిపోయింది. రెండు ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈస్ట్‌బాలాజీనగర్‌లో ఓ చెట్టు కారుపై కూలింది.

### సింహగిరి మెట్ల మార్గం మూసివేత

భారీ వర్షాల కారణంగా సింహగిరి మెట్ల మార్గంలో భక్తుల రాకపోకలను నిలిపివేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీనికోసం కొండదిగువన తొలిపావంచా వద్ద, సింహగిరిపై మెట్ల ప్రారంభంలో బారికేడ్లు ఏర్పాటుచేశారు. మెట్లమార్గంలో భారీగా వర్షం నీరు ప్రవహిస్తుండడంతో భక్తులు ప్రమాదాల బారినపడకుండా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారు. వర్షాలతో సింహగిరి జలకళ సంతరించుకుంది.

# విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటీ సింఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం, అక్టోబర్28 :** రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతనమైన వైద్య పరికరాలను మంజూరు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**•కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ బిజెపి నాయకులు.**

హుస్నాబాద్/సిద్దిపేట అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

గతంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతనమైన పరికరాలను మంజూరు చేయాలని బిజెపి నాయకులు బండి సంజయ్ ని కోరగా ఇప్పుడున్న ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు ఒక కోటిన్నర కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫౌండ్ ద్వారా హుస్నాబాద్ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొని రావటం కోసం మెరుగైన వైద్య వైద్య పరికరాలను మంజూరు చేశారని అన్నారు. ఈసీజీ మిషన్, అల్ట్రా సౌండ్, మల్టీ పారామీటర్, ఆటో క్లేవీ, డయాతెరమీ, అనస్థీశ వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ రికవరీ, త్రీ సీట్స్ చైర్స్, ఈ ఎన్ టి హెడ్ లైట్, మొదలగునవి మంజూరు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా రూమ్ లో పరికరాలు ఫిటింగ్ చేస్తున్నారు. ఈ పరికరాలు ప్రజలకు



అందుబాటులోకి వారం రోజులలో వస్తాయని హుస్నాబాద్ బిజెపి పట్టణ నాయకులు తెలిపారు.

# ధ్వంసం చేసిన పోత లింగన్నను పునర్ ప్రతిష్ట మార్చారు..

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పొత్కపల్లి లోని పోచమ్మగుడి ముందు ఉన్న పోత లింగన్న విగ్రహం ?కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి నెలలు గడుస్తున్న విగ్రహం పునర్ ప్రతిష్ట. చెయ్యకపోవడం బాధాకరమని గ్రామంలో ఎలాంటి శుభకార్యాలు చేసుకున్న ఎలాంటి కష్టాలు వచ్చిన ముందుగా పోచమ్మ తల్లిని పోచమ్మ తల్లి ముందట ఉన్న పోత లింగన్న ను మొక్కుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

గ్రామంలోని పోచమ్మగుడిలో పోతలింగన్న విగ్రహం గుర్తుతెలియ ని వ్యక్తుల చేతిలో ఎనిమిది నెలల క్రితం ధ్వంసానికి గురైంది.అయితే ఇప్పటివరకు నాయకులు గాని అధికారులు గాని పునర్ ప్రతిష్ట చేసే విషయం మర్చిపోయారని ఇతర గ్రామాలలో అయితే గుర్తుతెలియని వ్యక్తులు పోచమ్మ విగ్రహం ధ్వంసం చేయడం తోటే సాయంత్రం వరకు ప్రతిష్ట చేసిన విషయం తెలిసిందేనని మరి ఈ గ్రామంలో ఎందుకు ఈ విషయంపై ఎవరు పట్టించుకోవడంలేదని భక్తులు మండిపడుతున్నారు ఇప్పటివరకు ఈ విగ్రహాలను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించకపోవడం ఏమిటని దీని వెనుక అసలు రహస్యం ఏముందని భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు హిందు ఆలయాలకు ఎందుకు రక్షణ కొరవడి అవుతుందని



కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటివరకు ఈ ఆలయం ముందు పోతలింగన్న ను పునర్ ప్రతిష్ఠించటం ఎందుకు ముందుకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ఆలయంలో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు, పందులు, ఇతర జంతువులు ఆలయం చుట్టుపక్కల సంచరించి అపరిశు భ్రత సృష్టిస్తున్నాయని గ్రామస్థులు వెల్లడించారు., "గుడి అభివృద్ధికి, ఆలయ పరిసరాల సంరక్షణకు, ముఖ్యంగా పోత లింగన్న విగ్రహ పునఃప్రతిష్టకు నాయకులు మరియు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ పెద్దలు,కుల సంఘ నాయకులు తక్షణమే స్పందించి ఈ సాంస్కృతిక స్థలానికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఎందుకు ఈ ఊర పోచమ్మ గుడులపైనే గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని దీనిపై సమగ్రమైన విచారణ చేసి దోషులను శిక్షించాలని పలువురు కోరుతున్నారు

# విద్యుత్ డిమాండ్ తగ్గడంతో రామగుండం ఎన్టిపిసిలో 4 యూనిట్లలో అంతరాయం



జ్యోతినగర్, అక్టోబర్ 28: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం తగ్గిపోవడంతో రామగుండం ఎన్టిపిసిలో విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితమైంది. విద్యుత్ డిమాండ్ తగ్గిన నేపథ్యంలో సంస్థ అనివార్యంగా పలు యూనిట్లను నిలిపివేసింది.

ప్రస్తుతం 500 మెగావాట్ల నాలుగో, ఆరవ, యూనిట్లు పూర్తిగా నిలిపివేశారు. ఆరో యూనిట్ మాత్రం గత వారం రోజులుగా మూతపడే ఉంది. అలాగే 200 మెగావాట్ల మొదటి, రెండో యూనిట్లు కూడా ఉత్పత్తి ఆపివేశారు. ప్రస్తుతం 500 మెగావాట్ల ఐదో, ఏడో యూనిట్లు మూడో యూనిట్ మాత్రమే సగం లోడ్‌తో నడుస్తున్నాయి.

అంతేకాకుండా, రామగుండం ఎన్టిపిసి పరిధిలోని 10 మెగావాట్ల గ్రౌండ్ సోలార్ ప్రాజెక్టు 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లో కూడా విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేశారు.ఈ పరిస్థితి కారణంగా ఉత్పత్తి లక్ష్యాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలుస్తోంది. దేశంలో విద్యుత్ అవసరం తగ్గిపోవడం వల్లే ఇంత పెద్ద స్థాయిలో యూనిట్లను నిలిపివేయడం జరుగుతున్నదని సమాచారం.గడచిన 50 సంవత్సరాల ఎన్టిపిసి. రామగుండం చరిత్రలోనే ఇలా యూనిట్లు ఒకేసారి నిలిపివేయడం ఇదే మొదటిసారి. సాధారణంగా నిరంతరంగా నడిచే రామగుండం ప్లాంట్ యూనిట్లు కూడా ఈసారి ఉత్పత్తి లేక నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

# ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ జిల్లా కన్వీనర్ గా శరత్ షమీర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్‌కి చెందిన అడ్వొకేట్ శరత్ షమీర్ ని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా నియమించారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఫెడరేషన్ ఉద్దేశ్యాలకు అనుగుణంగా జిల్లా స్థాయిలో అడ్వొకేట్ల ఐక్యతను బలోపేతం చేయడం, వారి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం మరియు న్యాయ వ్యవస్థలో సంస్కరణలకు తోడ్పడే విధంగా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఫెడరేషన్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్, కొత్తగా నియమితులైన అడ్వొకేట్ శరత్ షమీర్ కి ఫెడరేషన్ తరఫున హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాచపల్లి ప్రభుత్వ పాఠశాలలో చొరబడ్డ దొంగలు

**•విచారణ చేపట్టిన పోలీసులు**




కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 28/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో దొంగలు చొరబడి పాఠశాలలోని కార్యాలయంలో గల బీరువాల తాళాలను పోలగొట్టి అందులోని కాలి లాప్టాప్ బ్యాగులను,

పాఠశాల ఆవరణంలోని రెండు గదుల తాళాలను పగలగొట్టి తలుపు లను పాక్షికంగా ధ్వంసం చేసినట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని పాఠశాలల్లో, గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి కిరణం షాపు, సెలూన్ షాప్, టిఫిన్ సెంటర్, తాళాలను సోమవారం రోజున గుర్తు తెలియని వ్యక్తులు పలగొట్టినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై తమ సిబ్బందితో గ్రామంలోని సీసీ కెమెరాలను ఆధారంగా దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.


# పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/అక్షరం లీగల్ న్యూస్‌బీ

పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఫోక్సో స్పెషల్ జడ్జ్ అదనపు ఛార్జ్ ఎస్ సరిత మంగళవారం తీర్పు చెప్పారు . కేసు వివరాల ప్రకారం మణుగూరు మండలం, వాగు మల్లారం కు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయినీ మణుగూరు మండలం జానం పేట కు చెందిన గాడిద శ్రీనివాస్ పై 2024 /06/12వ తేదీన ఆగాయిత్యం చేయగా పోలీస్ వారికి మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకోగ, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య , లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.


# తన్నీరు సత్యనారాయణ రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన సింగల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 28/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు హైదరాబాదులో తన నివాసంలో మృతిచెందగా జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావును కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపి, సంతాపం వ్యక్తం చేసి సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళు అర్పించారు.

# సబ్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరిన కలవేనీ శ్రీనివాస్




ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని ట్విట్టర్లో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను కోరినట్లు ఓదెల డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు కలవేణి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఓదెల గ్రామంలో దాదాపు 12 వేల పైసలకు జనాభా కలిగి ఉన్నారని అదేవిధంగా అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం కూడా ఉన్నదని నిత్యం ఎంతోమందిని గమ్యస్థానాలకు చేరే ఓదెల రైల్వే స్టేషన్ కూడా ఉన్నదని ఈ ఓదెల గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలు నాంసానిపల్లి కొమిర మడక అబిడిపల్లి కనగర్తి హరిపురం తండా భీమారం పల్లి గ్రామాల ప్రజలు నిత్యం ఏదో ఒక అవసరాల కోసం ఇదే గ్రామానికి వస్తుంటారని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని దీనివల్ల సామాన్యమైన ప్రజలకు పోస్ట్ ఆఫీస్ ద్వారా అనేక సేవలు అందించటానికి వీలు కలుగుతుందని అదే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవలు మరింత చేరు అవుతాయని మంత్రి నీ కోరడం జరిగిందని అన్నారు దానికి వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఓదెలలో సబ్ పోస్ట్ ఆఫీస్ కు ఏర్పాటు పరిశీలిస్తామని అధికారులు తెలియజేశారని శ్రీనివాస్ తెలిపారు

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని సన్మానించిన పాపయ్యపల్లి గ్రామస్థులు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 28/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పలువూరు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం చాలా సంతోషకారణమని గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ చైర్మన్ సంజీవరావు,రాములు,రాకేష్,రాజు,అశోక్,మధు,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలిలి
- నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలిలి
- ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-28 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100% ప్రారంభం కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు.

జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.ఆర్.డి.ఓ. కాళిందినీ,డి.పి.ఓ. వీర బుచ్చయ్య,ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ధరణి తప్పిదాల వల్ల అసలైన పట్టాదారులకు అన్యాయం జరిగిందని దాన్ని సవరించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం

ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

గత ప్రభుత్వం హాయంలో ధరణిలో తప్పిదం వల్ల అసలైన పట్టాదారుడికి అన్యాయం జరిగిందని దాన్ని వెంటనే సవరించి అసలైన పట్టాదారికి న్యాయం చేయాలని మంగళవారం తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించిన జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో ధరణితో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని

భూమి రికార్డుల్లో నిర్లక్ష్యం రెవెన్యూ శాఖపై విమర్శలు వెలువెత్తుతున్నాయని ఈ నేపథ్యంలో

– రైతుల భరోసా, పంటరుణం అడ్డుకుంటున్న ఆన్‌లైన్ లోపాలతో రైతులు విసిగిపోతున్నారని పేర్కొన్నారు ఇటీవల భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు రోజూ తిరుగుతూ అలసిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని దీనిపై రైతులకు నిరాశ ఏర్పడిందన్నారు.

ఆన్లైన్ వెబ్‌సైట్‌లో సవరణలకు ఆప్షన్ లేకపోవడం వల్ల, తప్పుగా నమోదు అయిన వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేయమని రెవెన్యూ అధికారుల



ఆదేశాలు రావడం రైతులకి మరింత భారమని అందరూ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు సరిగా నమోదు కాకపోవడం వలన నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంఘటనలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.

భూములు కోల్పోయిన బాధిత పట్టాదారులు రైతు భరోసా, పంటరుణాలు, పంట అమ్మకాలు వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలకు స్వస్తి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పట్టాదారుల పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలన్నారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రైతుల హక్కుల రక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఐసి ఉనికికే ప్రమాదం !

హైదరాబాద్,అక్టోబర్28 ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదించాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# ఓటరు జాబితా పక్కడబందిగా నిర్వహించాలి



మద్నూర్ /అక్టోబర్ 28 (అక్షరం న్యూస్ – కామారెడ్డి)

మద్నూర్ తహసీల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ తహసీల్దార్ ముజీబ్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి విక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ లలో %దీూా% లకు సహకరించాలని, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ అసిస్టెంట్ లను నియమించుకోవాలని అన్నారు. అనంతరం నియోజక వర్గం లోని ఎనిమిది మండలాల తహసీల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటర్ జాబితా ప్రత్యేక పునఃసమీక్ష షెడ్యూల్ ఇచ్చినందున దానిపై పకడ్బందీగా, తప్పులు పోకుండా సమీక్ష చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు ఎం డి ముజీబ్, బి అనిల్, వేణు గోపాల్ గౌడ్, లత, బిక్షపతి, మారుతి, రాజా నరేందర్ గౌడ్, నాయబ్ తహసిల్దార్ లు శరత్, హేమలత , శివ రామకృష్ణ మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు డి సాయిలు, టి సంతోష్, బన్సి పటేల్, ఎబిత్వర్ రోహిదాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రానికి దివాళాకోరు విధానం

**ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర**

**టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన**

విజయవాడ,అక్టోబర్28(అక్షరం న్యూస్)

ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు.

ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్ఐసిని బలిచేస్తున్నారని అన్నారు.

## తిరుమలలో మంచు దుప్పటి

**ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు**



తిరుమల,అక్టోబర్28 మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

## అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

•జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

•విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-28 అక్షరం న్యూస్

అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ , విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు కేంద్రంలో అద్భుత సేవలు

• ప్రాణం నిలిపిన ఎస్ ఎన్ సి యు బృందం




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 28 అక్షరం న్యూస్

జూలపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి లావణ్య భర్త భువనేశ్వర్ (%దీూ% ఎక్కువగా ఉండడం వలన) పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి పరిధిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అక్టోబర్ 6న చేరారు. బీపీ కంట్రోల్ కాకపోవడంతో అక్టోబర్ 7న అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించగా, 1.3 కిలోల బరువుతో బాబు జన్మించాడు.జననం తరువాత బాబు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనడంతో, విభాగంలోని వైద్య బృందం అత్యవసరంగా %జ-ూూ్రా% యంత్రం ద్వారా రెండు రోజుల పాటు కృత్రిమ శ్వాస అందించింది. అనంతరం నాసల్ ప్రాంజ్ సాయంతో మరో రెండు రోజులు శ్వాస సౌకర్యం కల్పించారు. కొద్ది రోజులకే బాబు స్వయంగా శ్వాస తీసుకునే స్థితికి చేరుకున్నాడు.తల్లి పాలను తీసి స్పూన్ ద్వారా ప్రతిరోజు బాబుకు తాగించగా, కంగారు మదర్ కేర్ విధానం ద్వారా తల్లికి ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ విధానంతో బాబు బరువు 1.512 కిలోలకు పెరిగి, ఆరోగ్యవంతంగా తిరిగి ఇంటికి చేరాడు.ఈ సందర్భంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ 'మా విభాగం అంకితభావంతో పనిచేస్తోంది. జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే గారి సహకారంతో స్థాపించిన ఈ విభాగంలో ఇప్పటివరకు 300 పైగా నవజాత శిశువులకు ప్రాణదాయక సేవలు అందించాం," అన్నారు.

అలాగే డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్ అందరినీ ఆయన అభినందించారు.జిల్లా ప్రజలు ఇలాంటి నాణ్యమైన సేవలు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నందున వీటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 28,అక్షరం న్యూస్.

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1 రోజు హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ విశాల మహా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ధర్నాకు సంబందించిన పోస్టర్స్ ను మంగళవారం రోజు సుల్తానాబాద్ డా,బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ బిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రముఖ ,పార్టీలు అన్యాయం చేస్తున్నాయని, బి.సి.లపై కపట ప్రేమ చూపుతూ మోసపూరిత జీవోలను తెస్తు మభ్యపెడుతున్నాయని అన్నారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధానిలో విశాల మహాధర్నా నిర్వహిస్తున్నామని కావున బహుజన వాదులు బిసిసంఘాల నాయకులు అందరూ భారీగా తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,సీనియర్ నాయకుడు పొగుల ఆనంద్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్,పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్ ,పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,బొంకురి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

• నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపైనే కాదు,గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి

• చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి

• జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ

• విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు ఎస్పీ : రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/అక్షరం న్యూస్‌బీకేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదనీ, విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు.

మంగళవారం జిల్లా ఎస్పీ తమ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"

• రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్.

• రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి, ఆదాయం పెరుగుతుంది

• కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/అక్షరం న్యూస్‌బీ.

జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

౹ రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, మరియు శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టుపురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనది అని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, మరియు రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, మరియు రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు తార్పాలిన్లు మరియు వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డాక్టర్. హేమ శరత్ చంద్ర మరియు బి. శివ, రైతులు సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ నిధులు విడుదల చేయాలి

• ఆఘుమేఘూల పై పని చేయించుకుని ముఖం చాటేసిన అధికారులు

• నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 28/అక్షరం న్యూస్ :-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎన్యుమరేటర్ ల ద్వారా రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సామాజిక.ఆర్థిక.కులగణన సర్వే వివరాలు సేకరించిన దరఖాస్తులను జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత తో డేటా ఎంట్రీ చేపించి సంవత్సరం గడుస్తున్నా నేటికి వారికి నిధులు విడుదల చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణమని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సామాజిక. ఆర్థిక.కులగణన సర్వే డేటా ఎంట్రీ చేసిన ప్రయివేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ఒక్క దరఖాస్తు ఎంట్రీ చేస్తే 30/-రూపాయల చొప్పున చెల్లిస్తామని ఆయా మండలాల ఎంపీడీవో.ఎంపీఓ లు వారికి వ్యక్తిగత లాగిన్ ఐడీ లు కేటాయించి జిల్లా కేంద్రంలోని జేఏస్టీయూ కేంద్రంలో డేటా ఎంట్రీ చేపించి ఇప్పటికీ వారికి డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారితో పని చేయించుకునే సమయంలో అధికారులు పెట్టిన తొందర వారికి నిధులు విడుదల చేపించడంలో నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ సమస్య పై స్పందించి డేటా ఎంట్రీ చేసిన ప్రభుత్వ. ప్రయివేటు ఆపరేటర్ లకు నిధులు విడుదల చేపించేలా తగు చర్యలు తీసుకోవాలని పత్రిక సుముకంగా విజ్ఞప్తి చేశారు.

# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు
- 48 గంటలో రైతులకు ధాన్యం డబ్బులు జమ
- కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి
- ధాన్యం, పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-28 అక్షరం న్యూస్

నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు. 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు.

రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు. ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు.

నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజొన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజొన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు. నవంబర్ 7 లోపు కౌలు రైతులు, భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేలా ఆశాలు కృషి చేయాలి

- కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించేలా ప్రోత్సహించాలి
- పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనీ ఆశాలతో సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ : ఎస్.జయలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్ .28/ అక్షరం న్యూస్

హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి మరియు అడిషనల్ డిఎం.హెచ్. ఓ డాక్టర్ సైదులు భద్రాద్రి కొత్తగూడెం లో ఉన్న ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల ఆశలతో ఓరియంటేషన్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ ఎంసిహెచ్ అందించే వైద్య సేవల్లో మూడు నెలల లోపు గర్భిణీ స్త్రీల నమోదు మరియు తద్వారా హైరిస్కు గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేలా చూడాలని తెలిపారు. తాత్కాలిక పద్ధతులు మరియు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని.. గర్భవతి మహిళలకు కుటుంబ నియంత్రణ పాటించేలా ప్రోత్సహించాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగించేలా అవగాహన కల్పించాలని, ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని ,సకాలంలో శిశువులకు టీకాలు ఇప్పించేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం అడిషనల్ డీఎం.హెచ్.ఓడాక్టర్ సైదులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అందించే 12 వైద్య సేవల గురించి అందరికీ తెలిసేలా కృషిచేయాలన్నారు. గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్ మాట్లాడుతూ ఎన్సీడీకి సంబంధించిన అన్ని కార్యక్రమాలపై ఆశాలకు అవగాహన కల్పించారు. మరియు డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ టీబీ మరియు లెప్రసి వైద్యుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్ ,డాక్టర్ పుల్లారెడ్డి ,డాక్టర్ తేజస్విని , డాక్టర్ స్పందన మరియు డెమో శ్రీనివాసులు ,టి రమాదేవి ,హెచ్ ఇ డిపరింగిని , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 30 న రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందును విజయవంతం చేయండి

- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు




మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 28/అక్షరం న్యూస్ :-

ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే డిగ్రీ పీజీ బీడీ మరియు ప్రభుత్వ యూనివర్సిటీల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా ఉపాధ్యక్షులు బాణ సింహాద్రి కోరారు.మంగళవారం రోజున కేసముద్రం మండల ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు

ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విష్ణు,మహేష్,వినయ్,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్




మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 28/అక్షరం న్యూస్ :-హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ%ఽ%మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మండలం మార్కెట్ యార్డులో అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన హమాలీ యూనియన్ బ్రాంచ్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలీల పట్ల ప్రభుత్వాలు చవితితల్లి ప్రేమను కనబరుస్తున్నాయని విమర్శించారు.హమాలీలు

నిత్యం బరువులు మోయడం వలన మోకాళు ళ్ళ,నడుము నొప్పులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చాలీచాలని వేతనాలతో కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని,నెలకు 6వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మిట్ట గడుపుల వెంకన్న, అధ్యక్షులుగా బండి రాజు, ఉపాధ్యక్షులు గుగులోతు లాలు, ప్రధాన కార్యదర్శి బండారి వేంకన్న, సహాయ కార్యదర్శి మేకల రాజు, కోశాధికారి అంగోతు నరేష్,కార్యావర్గ సభ్యులు భూక్యా బిచ్చ,నునవత్ బాలు,ఎన్నికల బ్రహ్మం,తూల్ల యాకయ్యలను ఏకంగా ఎన్నుకున్నారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాసు సూరయ్య సీట్ల సంజీవ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, ఉప్పలయ్య,కూమారస్వామి,కొడి పర్వతాలు,పిర్నాకి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

- జిల్లా వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్: ఎస్ జయలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్

కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న కామన్ రివ్యూ మిషన్ (సి.ఆర్. ఎం) మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల నేపథ్యలో , కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న సందర్భంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడినట్లు డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమ అమలులో ఆశా వర్కర్ల నుండి ఫీల్డ్ స్థాయి వరకు సేవలను సమర్థవంతంగా అందించాలనే దిశగా సూచనలు జారీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలో రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించాలనీ, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలనీ, అలాగే వైద్య సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోకూడదని ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, శుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యాలను వివరించి పాల్గొనేటట్లు ప్రోత్సహించాలనీ ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సైదులు అదనపు డిఎం.హెచ్.ఓ, భద్రాచలం, డా. చైతన్య డిప్యూటీ డిఎం.హెచ్.ఓ భద్రాచలం, ప్రోగ్రాం ఆఫీసర్లు, మరియు పి.హెచ్.సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు

- మండల వ్యవసాయ శాఖ అధికారి కేసముద్రం



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 28/అక్షరం న్యూస్ :-

2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ అన్ ఆగ్రికల్చర్ మెకనైజేషన్"( ఎస్ ఎం ఏ ఎం ) పథకం ద్వారా సబ్సిడిలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని, ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు - 197, పవర్ స్ప్రేయర్లు - 36, రోటవేటర్లు - 13. సీడ్ కం ఫర్టి డ్రిల్స్ - 03 డిస్క్ హారో/కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / ఎం బి -ప్లవ్స్ - 18, బండ్ ఫార్మర్స్ - 01, పవర్ వీడర్స్ - 01, బ్రష్ కట్టర్స్ - 03 పవర్ టిల్లర్స్ %-%02 మరియు స్ట్రా బౌలర్స్ - 02 అందుబాటులో ఉన్నాయని ఎస్సీ,ఎస్టీ , మరియు మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగితా రైతులకు 40 శాతం రాయితి పై కలవని మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావలసిన పత్రాలు, పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి, తో పాటు దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి, కేసముద్రం బి వెంకన్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. నోట్ :-రైతులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ :01-11-2025 అని ఈ సందర్భంగా తెలిపారు.

## ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించాలి



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 28,అక్షరం న్యూస్.

ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజు పట్టణం లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలు కొయడం మొదలు పెట్టారని, కానీ ఇంత వరకు ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేయకపోవడం పై తమ నిరసన వ్యక్తం చేశారు. వర్షాలు అధికంగా కురవ బోతున్నాయని, ప్రబుత్వం వెంటనే ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు ఆధుకోవాలని, లేని పక్షం లో బిజెపి తరపున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, మాటూరి వెంకట స్వామి మాజీ సర్పంచ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు బూసరపు సంపత్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఎల్లంకి రాజన్న, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, వలస సాయి కిరణ్, మెండ శంకరయ్య,బత్తుల చందు, రాఘవ రెడ్డి, హరీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తుల నుంచి కులవృత్తులను కాపాడుకోవాలి

- నాయి బ్రాహ్మణసంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేస్తా

నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కోసం ఐక్యంగా పోరాడాలి

- కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని

- ఉత్సాహంగా నాయిబ్రాహ్మణ సేవ సంఘం జిల్లా మహాసభ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 జిల్లా మహాసభ కొత్తగూడెం శేషగిరి భవన్ ఏఐటియుసి కార్యాలయం నందు కొమరవెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగినది. మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శాసనసభ సభ్యునిగా గతంలో 2009 ప్రస్తుతం 2023 గెలిచిన నాటి నుండి చేతివృత్తుల వారికి ఇచ్చే సంక్షేమ నిధులు వారి భవన నిర్మాణాల కోసం ఎమ్మెల్యే ఫండ్ కింద కేటాయిస్తున్నారని ,నాయి బ్రాహ్మణులకు కూడా 25 లక్షల రూపాయలు నాయి బ్రాహ్మణ భవన నిర్మాణ సంక్షేమ కార్యాలయం కోసం మంజూరు చేశానని తెలిపారు. వృత్తిదారులకు ఎప్పుడు ఏ అవసరమున్న సిపిఐ పార్టీ అండగా ఉంటుందని నేను ప్రజల మనిషిని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తానని వారన్నారు. వృత్తిదారులపై కార్పొరేట్ వ్యవస్థ ఉక్కు పాదం మోపుతుందని, కార్పొరేట్ సెలూన్లు పెట్టి సామాన్య వృత్తిదారులను పొట్ట గొడుతున్నదని ఆ విధానాన్నితిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి వృత్తిదారిపై ఉన్నదని అందుకు కమ్యూనిస్టు పార్టీగా మీకు అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి సాబీర్ పాష అన్నారు. నాయి బ్రాహ్మణుల వృత్తినీ పేటీఎం కల్పించే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని, ఆదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులు మంగలి వృత్తిని హైజాక్ చేస్తూ నాయి బ్రాహ్మణులను రోజు కూలీలుగా పెట్టుకుంటున్నారని, ఈ విధానం రూపుమాపేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని అన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్రసంఘఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియామకం చేసి జిల్లాకు ఒక డైరెక్టర్ ని ఎంపిక చేసి నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 200 కోట్లు ప్రకటించాలని, అలాగే మృత్తిదారుల సెలవులకు ఇస్తున్నారని, 250 యూనిట్ల కరెంటు పెండింగ్ బిల్లులు అంటూ వృత్తిదారులను వేధిస్తున్నారని, ఎలక్ట్రిసి డిపార్ట్మెంట్ కు సరైన సూచనలు ఇచ్చి మృత్తిదారుల సెలూన్ లపై ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దాడులు చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు. ఈ జిల్లా మహాసభల్లో, జిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ప్రధాన కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ రావ్ ముత్యాల లక్ష్మణ్ కోశాధికారి సోములపల్లి బాలకృష్ణ గౌరవ అధ్యక్షులుగా తూముల శ్రీనివాస్, కొమరవెల్లి రవీందర్, మల్లెల నరసింహారావు, కురిమిళ్ళ దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా కొలిపాక వెంకటేశ్వరరావు, చందర్లపాటి మణికుమార్ రావు, ఉబ్బనపల్లి వెంకటేశ్వరరావు, మంత్రి కురిమిళ్ళ వెంకన్న, కురిమిళ్ళ శంకర్, జిల్లా అధికార ప్రతినిధిగా సోములపల్లి వెంకటేశ్వర్లు (ఎస్ వి), ఉపాధ్యక్షులుగా మంతెన శాంతారావు, జంపాల వెంకన్న, కురిమిళ్ళ రవికుమార్, అవుదుర్తి రాజేష్, సహాయ కార్యదర్శులుగా శేషాద్రి వినోద్, అవుదుర్తి వెంకటరావు, శ్రీరాముల ఉదయకుమార్, మంతెన శ్రీనివాస్, దేవరకొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కొత్తగట్టు రమేష్, సంఘపు భీమ్ రాజ్, కుదురుపాక రమేష్, ముత్యాల వేణు, మాదాసు, సత్యనారాయణ, చంద్రగిరి మురళి, ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.

# జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు

- నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన, వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చెయాలి
- వరికి బదులుగా కూరగాయలు సాగు చెయాలి. జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం
- పత్తి, మిరప లో అంతర పంటగా మునగ
- బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-% ఎకరానికి లక్షన్నర ఆదాయం
- రైతులు పంట నమోదు చేసుకోవాలి, రైతుల అవగాహన కార్యక్రమం.



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 28/అక్షరం న్యూస్ :-జిల్లా ఉద్యాన %ఁ% పట్టుపరిశ్రమ ఆధికారి జినుగు మరియన్న కేసముద్రం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి రైతులు పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మునగ, కూరగాయలు, ఆకు కూరలు, పూలు, సీతాఫలం, నిమ్మ,జామ,బొప్పాయి, నేరేడు,పనసతో పాటు నూతన పంటలైన అవకాడో, డ్రాగన్ ఫ్రూట్, గాక్,బోడ కాకర మొదలైన పోషకాలు, ఔషధ గుణాలు ఉన్న వీటిని బోర్లు, బావుల కింద సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

రైతులు తాము సాగు చేస్తున్న ఉద్యాన, మల్బరీ పంటలను రైతు భరోసా పోర్టల్ లో విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి శ్రీ బానోత్ వెంకన్న, మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వర రావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి ముఖ్య కార్యనిర్వహణాధికారి గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ధారావత్ రాజేందర్, ఉద్యాన విస్తరణ అధికారి బొమ్మగాని రమేష్, మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన కొత్తగూడెం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ : ఎం.డి.రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్‌బీ అక్టోబర్ 28న

తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్.టి.యూసీ సెక్రెటరీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అధ్యక్షతన, ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి లోని జే.వి.ఆర్, ఓ.సి.పి, మరియు కిష్టారం,ఓ.సి.పి, వి.కే ఓ.సి.పి. యం, పీ.వీ.కే, 5బి షాఫ్ట్ నందు మరియు స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్, ఎస్ అండ్ పి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రిస్క్యూ స్టేషన్ నందు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్

మొక్కలు నాటారు. గుడిలో అర్చన కార్యక్రమా లు నిర్వహించి , హెడ్ ఆఫీస్ ఏరియాలో జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రామవరం నందు కేక్ కోసి, మొక్కలు నాటడం మరియు 3 ఇంక్లైన్ నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న కార్మికుల పక్షపాతి అని, కార్మికులకు ప్రజలకు ఏ ఇబ్బంది అయినా నేనున్నానంటూ వారికి ఆదరభిమానాలు చూపిస్తూ కష్టసుఖాల్లో ఒక పెద్దన్న పాత్ర పోషిస్తూ అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉంటూ ,వారి కుటుంబంలో రారాజుగా వెలుగొందాలని వారికి అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో నిండా నూరేళ్లు జీవించాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, ఎన్ రామారావు, జి బాలాజీ, పోగుల నాగేశ్వరావు,డి.శంకర్ బాబు,కే.నట్రాజ్, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు,విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్, మల్లారపు కొమురయ్య,మెంగని అశోక్, ఐమన్స్, జల్లి కిరణ్, భాను కమల్, కే కుమార్, సాంబశివరావు, రాధాకృష్ణ, బి.వెంకటస్వామి, నాయకులు శంకర్, దుర్గా సింగ్, హనుక్ రాజ్, త్రిపాటి, నాగమోహన్, వెజ్జల శ్రీనివాస్,జె. రాజేశ్వరావు,బల్బుల కృష్ణ,కొలుగురి శ్రీనివాస్, కే.వెంకటస్వామి, నాగేందర్, విజయ్, లెనిన్ బాబు, శ్రీధర్, సంపత్, సురేష్, వినయ్, రామాచారి సాయి సందీప్, నరేష్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు

- దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతీస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సదరం క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్‌బీ దివ్యాంగులకు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు

పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ (యుడిఐడి) కార్డులు తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయ్‌లెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు మరియు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసులు చేపట్టిన "చైతన్యం"డ్రగ్స్ పై యుద్ధంలో "అక్షరం దినపత్రిక" సైతం










- **డ్రగ్స్ ఇచ్చే తాత్కాలిక ఆనందం కంటే సాధారణ జీవితం ఇచ్చే శాంతి, గౌరవం, ఆరోగ్యం ఎంతో గొప్పవి.**
- **యువత (డ్రగ్స్)మత్తును వదిలి సామాన్య జీవితం గడపాలి**
- **డ్రగ్స్ మన శరీరాన్ని, మనసును, కుటుంబాన్ని నాశనం చేస్తుంది**
- **డ్రగ్స్ పై యుద్ధం "చైతన్యం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కు జిల్లా ప్రజలు తోడ్పాటునివ్వాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 28/అక్షరం న్యూస్ : మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. కానీ విచారకరంగా, నేటి సమాజంలో కొంత మంది యువకులు డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన పడుతున్నారు. చిన్న వయస్సులోనే సిగరెట్లు, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వాడడం అలవాటైపోతుంది. ఈ అలవాటు మొదట






సరదాగా మొదలైనప్పటికీ, కొద్ది కాలంలో అది ప్రాణాంతక బానిసత్వంగా మారిపోతుంది. మత్తు మన శరీరాన్ని, మనసును, కుటుంబాన్ని నాశనం చేస్తుంది. మత్తు చదువుపై, ఉద్యోగంపై, కుటుంబంపై దృష్టి కోల్పోయేలా చేస్తుంది. కొందరు ఈ మత్తులోనే నేరాలకు పాల్పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. మత్తు వల్ల ఒక వ్యక్తి మాత్రమే కాకుండా, మొత్తం కుటుంబం బాధపడుతుంది. యువకులు ప్రలోభాలకు లోనై, స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి, లేదా కొత్త అనుభూతి కోసం డ్రగ్స్ వాడకాన్ని మొదలు పెడుతున్నారు. ప్రారంభంలో కేవలం సరదాగా మొదలైన ఈ అలవాటు క్రమంగా మత్తు బానిసగా మారుస్తుంది. ఫలితంగా ఆరోగ్యం దెబ్బతింటుంది, మానసిక సమతుల్యత కోల్పోతారు, కుటుంబ జీవితం మరియు చదువు నాశనం అవుతుంది.

### "చైతన్యం" డ్రక్స్ పై యుద్ధంలో అక్షరం దినపత్రిక సైతం

తెలంగాణ రాష్ట్ర ప్రజల, ప్రభుత్వ అధికారుల, రాజకీయ నాయకుల ఆదరాభిణం పొందుతున్న అక్షరం దినపత్రిక. "చైతన్యం"డ్రగ్స్ పై యుద్ధంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేస్తున్న కృషిని అభినందిస్తూ... అక్షరం దినపత్రిక సైతం ప్రత్యేకంగా ప్రజలను చైతన్యం చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా భద్రాద్రి జిల్లాను మత్తు రహిత జిల్లాగా చేసేందుకు, యువతకు డ్రక్స్ లాంటి మత్తు పదార్థాలను వదిలి నిజజీవితంలో ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతోంది.

### యువత డ్రక్స్ లాంటి మత్తును వదిలి తమ కుటుంబాలకు అండగా, సమాజానికి ఆదర్శంగా నిలవాలి

నేటి యువత డ్రక్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాదు, వాటిని వాడే వారిని కూడా మార్పు వైపు నడిపే ప్రయత్నం చేయాలి. యువత తమ సమయాన్ని చదువులో, క్రీడల్లో, సామాజిక సేవలో ఉపయోగిస్తే, దేశానికి బలమైన పునాది వేయగలరు. మత్తు ఇచ్చే తాత్కాలిక ఆనందం కంటే సాధారణ జీవితం ఇచ్చే శాంతి, గౌరవం, ఆరోగ్యం ఎంతో గొప్పవి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు యువతతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారిలో అవగాహన పెంచాలి. సమాజం కూడా డ్రక్స్ లాంటి మత్తు వ్యసనంపై కఠిన చర్యలు తీసుకోవాలి. యువత మత్తును వదిలి సాధారణ జీవితం గడపడం ద్వారా కుటుంబానికీ, సమాజానికీ గౌరవం తీసుకురాగలరు. జీవితంలో నిజమైన ఆనందం స్వచ్ఛమైన ఆలోచనల్లో, కష్టపడి సాధించిన విజయాల్లో ఉంటుంది.





### "చైతన్యం" డ్రగ్స్ పై యుద్ధంలో పోలీసులకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి

ఇలాంటి ప్రమాదకర పరిస్థితులనుండి బయటపడేందుకు జిల్లా పోలీసులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, పోలీసులు చేస్తున్న కార్యక్రమాలలో సమాజం మొత్తం కలసి అండగా నిలవడమే కాకుండా వారి ప్రతి కార్యక్రమంలో భాగస్వాములై, మన చుట్టూ జరుగుతున్న చెడు ను రూపు మాపేందుకు వెంటనే పోలీసులకు సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా మెలగాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై క్రమం తప్పకుండా దృష్టి పెట్టాలి. జిల్లాలోని కళాశాల, పాఠశాలల యాజమాన్యాలు మరియు కళాశాల, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ లాంటి పదార్థాలను సేవించే, విక్రయించే వారీ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

## టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు

టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి ఫార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 %u%20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు.

## ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం

మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.

## టీ20లో ఆసక్తికర ఘటన



బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హోప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహోప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హొస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హోల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హొసేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు.

## టీ20 సిరీస్ ఫ్రీగా చూదండిలా..

ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కోల్పోయిన టీమిండియా ఐదు టీ20ల సిరీస్ కోసం సిద్ధమైంది. బుధవారం కాన్‌బెర్రా వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోనే టీమిండియా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గతేడాదిగా టీ20ల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియా.. ఆసీస్ గడ్డపై అదే జోరును కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు వరల్డ్ ఛాంపియన్ ఇండియాను టీ20 సిరీస్‌లో కూడా ఓడించి సత్తా చాటాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఐదు టీ20ల సిరీస్‌కు స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్, ఓటీటీ ప్లాట్ ఫామ్ జియో హాట్ స్టార్ అధికారిక బ్రాడ్‌కాస్టర్స్ వ్యవహరిస్తున్నాయి. అయితే ఈ రెండు వేదికల్లో మ్యాచ్‌లు చూడాలంటే డబ్బులు చెల్లించి సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. జియో మొబైల్ యూజర్లు మాత్రం ప్రత్యేక రిఛార్జి ప్లాన్స్‌తో జియో హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందవచ్చు. ఈ మ్యాచ్‌లు దూరదర్శన్(డీడీ) స్పోర్ట్స్ ఛానెల్‌లో ఉచితంగా ప్రసారం కానున్నాయి. కానీ కేబుల్, డీటీహెచ్ సర్వీసుల్లో మాత్రం ఫ్రీగా రాదు. భూ ఆదారిత నెట్ వర్క్ కనెక్షన్లలో మాత్రమే డీడీ స్పోర్ట్స్ ఫ్రీగా రానుంది.

## 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాక్టీస్..

భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మొదలవబోతోంది. అక్టోబర్ 29 న ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కానీ కాన్‌బెర్రాలో విపరీతమైన చలితో టీమిండియా ఆటగాళ్లు తెగ ఇబ్బంది పడుతున్నారు. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో డబుల్ జాకెట్లు వేసుకున్నా వణికిపోతూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీ20 సిరీస్‌ను ఎలాగైనా గెలవాలని టీమిండియా చూస్తోంది. ఈ సిరీస్ టీ20 వరల్డ్ కప్ 2026కి కీలకం కానుంది. భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఇలా ముగిసిందో లేదో అలా టీ20 సిరీస్ ఆరంభానికి సిద్ధమైంది. టీ20 సిరీస్‌తో పాటు చలికాలం కూడా ఎంటర్ అవడంతో పాపం టీమిండియా ప్లేయర్లు తెగ అవస్థలు పడుతున్నారు. భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్, అక్టోబర్ 29న కాన్‌బెర్రా వేదికగా జరగనుంది. దాంతో టీమిండియా ప్లేయర్లు రెండ్రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ సెషన్ ప్రారంభించారు. అయితే కాన్‌బెర్రాలో విపరీతమైన చలి వాతావరణం ఉండటంతో అలానే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. టీమిండియా టీ20 స్క్వాడ్ ప్రాక్టీస్ సెషన్ వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. కాన్‌బెర్రా వేదికగా మొదటి టీ20 జరగనుండటంతో.. సోమవారం భారత జట్టు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అయితే, కాన్‌బెర్రాలో కేవలం 8 డిగ్రీల ఉష్ణోగ్రతే ఉండటంతో, పాపం ప్లేయర్లు చలికి అల్లాడిపోయారు. అంత చలిలో కూడా క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. ప్రాక్టీస్ సెషన్‌లో ప్రతీ ప్లేయర్ డబుల్ జాకెట్ వేసుకున్నప్పటికీ చలికి తట్టుకోలేక పోయారు. భారత జట్టు ఆటగాళ్ల హావభావాలు, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్‌ను క్యాప్చ్యూర్ చేసిన బీసీసీఐ వాటన్నింటినీ ఓ వీడియోగా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



జనగామ జిల్లా/రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 28:

పెట్టు బడి దారులకోసంకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు అన్నారు, మంగళవారం మండల కార్యాలయంలో సిఐటియు 9వ మహాసభకు అధ్యక్షులుగా బైరగోని బాలయ్య,ఉమ్మగొని రాజేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుల రాపర్తి రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు స్వాతంత్రం పూర్వం నుండి అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఉద్యోగుల రాజ్య భీమ చట్టం (ఈఎస్ఐ ), ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ (పిఎఫ్ ), గ్రాండ్ డ్యూటీ చెల్లింపుల చట్టం, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ సెస్ చట్టం, వర్కింగ్ జర్నలిస్ట్ వేతన రేట్ల నిర్ధారణ చట్టం, మోటర్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల చట్టం లతోపాటు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని. పని గంటలను 8గంటల నుండి 12 గంటలకు పెంచడం కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ధ్వంసం చేస్తూ ప్రజల, కార్మికుల, రైతుల, సబండ వర్గాల హక్కులను స్వాతంత్రాన్ని హరించి వేస్తుందని. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడుదారుల కొమ్ము కాస్తుంది. పెట్టుబడుదారుల మెప్పు కోసమే బిజెపి మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను తయారు చేసిందని అన్నారు.

2016 నుండి అమల్లోకి వచ్చిన 7వ పే కమిషన్ పే స్కేలు ప్రకారం కార్మికులకు 26 వేల జీతం ఇవ్వాలి. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని కార్మికుల న్యాయపరమైనటువంటి డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి అడుగులకు మడుగులొత్తే విధంగా వ్యవహరిస్తూ పని గంటలను 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ చేసినటువంటి జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

అనంతరం సిఐటి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సీఐటీయూ మండల కన్వీనర్ గా పొదల నాగరాజును మండల కమిటీ సభ్యులుగా కడారి ఆంజనేయులు మద్దూరి యాదగిరి, ఉమ్మగొని రాజేష్, షాడ వెంకటయ్య, కడారి యాదగిరి, దేవర పరుశు రాములు, పెండ్యాల సాయిలు, చేవెళ్లి శ్రీశైలం, మండలి సంపత్, బుసారీ సత్యనారాయణ,రాపోలు రాజ్ కుమార్, తూడి కుమార్, కాటా బుచ్చయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంగాపురం మహేందర్ కడరి ఐలయ్య రమేషు, వీరస్వామి,సాయి ప్రసాద్, రాజు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## తన్నీరు సత్యనారాయణకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం రోజున పొద్దున పరమపదించిన విషయం తెలుసుకొని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు తన్నీరు సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నాము అని కోరినట్లు తెలిపారులక్ష్మీదేవిపల్లి మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

గామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి సంబరాలు

## లక్ష్మీదేవిపల్లి మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి సంబరాలు
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్‌బీ లక్ష్మీదేవిపల్లి మండలంలోని 31 పంచాయతీల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి పల్లెల్లో వీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. ప్రతి గ్రామంలో మంత్రి పొంగులేటి పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆదేశాలతో కేక్ కటింగ్ లు, అన్నదాన కార్యక్రమాలతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీపురం, ప్రశాంత్ నగర్, చాతకొండ, హేమచంద్రాపురం, సీతారాంపురం, వేపలగడ్డ, పంచాయతీల్లో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, అంతడుపులకృష్ణ, అప్సర్ ఖాన్, బలరాం నాయక్, సూరిబాబు, మాజీ సర్పంచులు బండ వెంకటేశ్వర్లు, సేవ, లాలు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, చింత సుజాత, గాంధీ, భరత్, నందు, బోయిన్పల్లి రాము, ఉబ్బని రాజు, కొంపల్లి వీరయ్య, సమ్మయ్య, మతిన్, తదితరులు పాల్గొన్నారు.

## జీన్నింగ్ మిల్లు, చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్



మద్నూర్ /అక్టోబర్ 28(అక్షరం న్యూస్ - కామారెడ్డి)

కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ మద్నూర్ మండలంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో వరి కోనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. సన్న వడ్లకు 500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం లోకి సన్న వడ్లు రాకుండా రాష్ట్ర సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చెక్ పోస్టు సిబ్బంది పక్కడబందిగా విధులు నిర్వహించలాని కోరారు. మద్నూర్ కెంద్రంలోని పత్తి పంటను మార్కెట్ కు వస్తున్నందున దానికి సంబంధించిన జిన్నింగ్ మిల్లు ను పరిశీలించారు. మిల్లులో తీసుకుంటున్న జాగ్రత్తలు ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గారి వెంట తహసీల్దార్ ఎం డి ముజీబ్, సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ ఖలీద్, రెవెన్యూ, పోలీస్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజుసందర్భంగా కేక్ కటింగ్

- రక్తదానం శిబిరం, అన్నదానం మరియు బైక్ ర్యాలీలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ :

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ , రక్తదానం శిబిరం, అన్నదానం మరియు బైక్ ర్యాలీలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో మండల నాయకులు , కార్యకర్తలు, భారీ సంఖ్యలో యువత పాల్గొని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఎండి జిందా, ఎండి నవాబ్ అధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, టిపిసిసి మెంబర్ బుడగం శ్రీనివాస్ గారు యువతతో పాటు బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన అభ్యుదయ హాల్ నందు రక్తదాన శిబిరాన్ని ఎండి జిందా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వారి సోదరుడు ఎండి నవాబ్ రక్తదానం చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది.అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా హాస్పటల్ నందు వివిధ ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం వచ్చిన పేషెంట్స్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు, స్థానికులు భారీ సంఖ్యలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు , భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వరద బాధితులకు అండగా ఎస్ యల్ బి టి పెయింట్స్ మరియు జనరల్ అధినేతలు సెట్టి వేణు భూమా తేజ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : భద్రాచలంలోని 2022 జులైలో 71.3 అడుగుల నీటిమట్టం నమోదు కాగా..ఎస్ యల్ బి టి పెయింట్స్ మరియు జనరల్ అధినేతలు సెట్టి వేణు మరియు భూమా తేజ లు వరుసగా 3 రోజులు, రోజుకు 2 కింటాల చొప్పున పులిహోర చేసి ముంపు ప్రాంత ప్రజలకు అందజేశారు.

ఈ విధంగా ఎస్ యల్ బి టి పెయింట్స్ జనరల్ అధినేతలు శెట్టి వేణు రాజ్, భూమా తేజ ఇద్దరు వ్యాపారంతో పాటు, సమాజ సేవలో ముందు వరుసలో నిలవడం నేటి తరం యువతకు ఆదర్శమనే చెప్పాలి..నీరు పేద విద్యార్థికి ఎస్ యల్ బి టి వారు 35,000/- ఆర్థిక సాయంపట్టణానికి చెందిన గుండుపూడి చార్మి కి చదువులో ప్రతిభవంతురాలు అయినప్పటికీ ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటుంది. అది తెలిసిన స్లబట్ ఎస్ యల్ బి టి పెయింట్స్ %డ% జనరల్ వేణు రాజ్ కి, భూమా తేజ లు చార్మి కి ఇంటర్ మొదటి సంవత్సరంలో 10,000/- ఆర్థిక సాయం. ఆ ప్రోత్సాహంతో ఛార్మి మొదటి సంవత్సరంలో 440/415 మార్కులు సాధించింది. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో (ఆగస్టు నెలలో) 25000/- ఆర్థిక సాయం అందించారు. ఈ ఏడాది కూడా ఎస్ ఎల్ బి టి వారు అందించిన ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధిస్తానని ఛార్మి తెలియజేసింది

# భద్రాచలంలో 108 అంబులెన్స్ లు తనిఖీ నిర్వహించిన హైదరాబాద్ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్

- 108 అంబులెన్స్ లో పరికరాలు ఎప్పుడు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉంచుకోనీ, రోగుల అవసరాలకు ఉపయోగించాలి.
- ఫోన్ మోగిన 30 సెకండ్లకే 108 అంబులెన్స్ కదలాలి, రోగులతో స్నేహభావంతో వ్యవహరించాలి.



**హైదరాబాద్ ఆడిటర్ వెంకటేశ్వర్లు సూచనలు.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28 /అక్షరం న్యూస్ : భద్రాచలంలో ఈరోజు 108 అంబులెన్స్ జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం మరియు పరిసర ప్రాంత అంబులెన్సులు, మరియు వాటిలోని పరికరాల స్థితిగతులను, వాటి పనితనం గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ తనిఖీలు భాగంగా ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్మగూడెం, చర్ల 108 వాహనాలు మరియు 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను వాటిలో ఉండే పరికరాల పరిస్థితులను, అందులో పని చేసే ఉద్యోగస్తులు విధి విధానాల గురించి పూర్తిగా తనిఖీలు నిర్వహించి, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, 108 అంబులెన్స్ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఏదైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆడిటర్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈఎంఈ మనోహరా చారి, మరియు 108, 102 అంబులెన్సుల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం మెకానిక్‌లకు వందశాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి

- మెకానిక్ లు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధిని మెరుగుపర్చుకోవాలి
- మోటార్ మెకానిక్ యూనియన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి :సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 28)అక్షరం న్యూస్:

మోటారు రంగ మెకానిక్ లు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సూచించారు. స్థానిక శేషగిరిభవనంలో మంగళవారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ మోటార్ మెకానిక్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మెకానిక్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో మోటార్ మెకానిక్ లకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు అత్యాధునిక పరికరాల కొనుగోలుకు వంద శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మెకానిక్లు సమిష్టిగా వుండి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ శత వసంతాల బహిరంగ సభకు కుటుంబాలవారీగా తరలిరావాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ గుర్తింపు కార్డులను అందజేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, యూనియన్ నాయకులూ ఎండి గౌస్, ఎస్ కె అక్బర్, అన్వర్, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, రాజ్, తాజ్, రాయల్ బ్యాటరీస్ ఎస్.కె.మస్తాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## గంగారం ఎంపిడీవోగా డి వైష్ణవి



మహబూబాబాద్ జిల్లా /గంగారం/ అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

గంగారం మండలం ఎంపిడీవోగా బాధ్యతాలు తీసుకున్నారు (గూప్1లో 682స్టేట్ ర్యాంక్ సాధించి ఎంపిడీవో ఉద్యోగం పోందడంతోశిక్షణపూర్తి చేసుకొని గంగారం ఎంపిడీవోగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు మేరకు బాధ్యత లు స్వీకరించి నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపిడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలోని 290, 291 బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు స్థానిక నాయకులతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు బూత్ అధ్యక్షులతో కలిసి ఇల్లు తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ

ప్రజా పాలన ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు, మహిళామణులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు ప్రజల కోసం విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపు అత్యవసరమని, అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే ప్రతి ఓటరు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలి అని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికల్లో ఓటు వేసి నవీన్ యాదవ్ ని ఆశీర్వదించండి అని రాజ్ ఠాకూర్ ప్రజలను కోరారు. రామగుండం ఎమ్మెల్యే మఖాన్ సింగ్ ప్రచారానికి ప్రజల్లో మంచి స్పందన లభించింది.

## అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల

హైదరాబాద్,అక్టోబర్28( దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి.

# వంతెన వద్ద ఇసుక తవ్వకాలు



- బీజేపీ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం అవునూర్ బ్రిడ్జికి అటు ఇటూ 500 మీటర్ల దూరంలో ఇసుక తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా ఇవేమీ పట్టనట్లు ఇసుక వ్యాపారులు తవ్వకాలు చేస్తుండటంతో బ్రిడ్జికి ముప్పు వాటిల్లుతుందని ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ స్థానిక తహసీల్దార్ కు రామచంద్రం కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.వాగులో ఇసుక రీచ్‌కు అనుమతులు ఇచ్చిన మైనింగ్ అధికారులు బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు జరగకుండా చేయాలని వారు కోరారు.వంతెన క్రింద గల పిల్లర్ల వద్ద ఇసుకను తొడుతున్నారు. దీని వలన ముందు ముందు పిల్లర్లకు భూబలం తగ్గడంతో పిల్లర్లు బలాన్ని కొల్పోయి బ్రిడ్జి ప్రమాదంలో పడే అవకాశం ఉంది.మండల నాయకుల అండదండలతో ఒక్కొకరు 4 నుండి 5 ట్రాక్టర్లు టోకెన్ లు రాయిస్తూ ఇసుక దండుకుంటున్నారని అధికారులు అన్ని చెక్ చేసి ఇస్తున్నారా లేక కాసులకు కక్కుర్తి పడి ఒక్కరి పేరు మీద 4 నుండి 5 ట్రాక్టర్ లు రాయిస్తూ అధికారులను కాక పడుతూ ఒకే నంబర్ పై 3 ట్రాక్టర్ లు నడుపుతుండటం గ్రామస్థులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది అన్నారు..అధికారులు ఎందుకు నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని పక్క జిల్లాల ట్రాక్టర్ లు కూడా తీసుకువచ్చి నడుపుతున్నారని మరో వైపు అగ్రికల్చర్ ట్రాక్టర్ లు కూడా పిట్నెస్ (కండిషన్ )లేని ట్రాక్టర్ లు మరోవైపు డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లు బాధ్యత రహితంగా వ్యవహరిస్తుంటే సంబంధిత అధికారులు నిమ్మకు నీరేత్తి నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు

# ఏజెన్సీ నేతకాని కులస్తులకు 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

- ప్రొఫెసర్ జాడి మురళీధర్ నేతకాని.
- ఏజెన్సీ నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలి: ఏజెన్సీ నేతకాని సంఘం వ్యవస్థాపకులు జాడి ఈశ్వర్ నేతకాని.



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 28(అక్షరం న్యూస్) ఏజెన్సీ నేతకాని కులస్తులకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగు భూములకు పట్టాలివ్వాలని, అలాగే ఆ చట్టం లో ఉన్న పూర్తి స్థాయి హక్కులు ఏజెన్సీ నేతకాని కులస్తులకు వర్తింపజేయాలని ఏజెన్సీ నేతకాని సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ జాడి మురళీధర్ నేతకాని గారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ఆధ్వర్యంలో హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ కళావేదికలో నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్ నేతకాని గారి సభ అధ్యక్షతన ఏజెన్సీ నేతకాని కులస్థుల హక్కుల సాధనపై జరిగిన సమావేశం లో ముఖ్య అధితిగా ప్రొఫెసర్ జాడి మురళీధర్ నేతకాని గారు పాల్గొని ఆయన మాట్లాడుతూ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం మూడు తరాలుగా ఉన్నటువంటి వారికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆ చట్టం లో ఉంది కాబట్టి హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి లేదా ఐఏఎస్ అధికారితో కమిటీ ఏర్పాటు చేసి, మా ఏజెన్సీ నేతకాని కులస్థుల కు న్యాయం చేసే విధంగా విచారణ చేపట్టాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా కోరారు.

ఇంకా ఈ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని గారు మాట్లాడుతూ తర తరాలుగా ఇదే ప్రాంతంలో నివసిస్తున్న మాకు ఏజెన్సీ హక్కులు కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ కాలం నుండి ఇదే ప్రాంతం లో నివసిస్తూ బ్రతుకు దెరువు కోసం ఇప్పపువ్వు ఏరినం, చెట్టు బంక సేకరించినం, కొబ్బరి పీసు నుండి తాళ్ళు పేనినం, కోరగడ్డి కోసి ఎండబెట్టి, నానబెట్టి నులక మంచం నులక తయారు చేసి అమ్మినం, కంక బొంగుల నుండి తట్టలు, బుట్టలు తయారు చేసినం, అడవి కెళ్ళి చీపురు కోసి తెచ్చి అమ్మినం, పత్తి నుండి దారం తీసి బట్టలు నేసినం , పూర్తిగా అటవీ ఉత్పత్తిలపై ఆధారపడి బ్రతికినం అని. పూర్తిగా అడవి తో ఉన్న అనుబంధం తో సంస్కృతి సంప్రదాయాలతో నివసిస్తూన్నాం అని, ఈ ప్రాంతానికి వలస వచ్చిన వారికి పదుల సంఖ్యలో భూములకు, జాగలకు పట్టాలు ఇచ్చారు. కానీ ఇక్కడే నివసిస్తున్న మాకు మాత్రం భూమి పై, భుక్తి పై హక్కులు లేకుండా చేశారనీ అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే కులాల మధ్య చిచ్చు పెడుతూ, వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల పేరుతో, రాజకీయాలకు ఉపయోగపడే కులాలకు మాత్రమే, తమకు అనుకూల కులాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ, మా ఏజెన్సీ నేతకాని సమాజాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఏజెన్సీ నేతకాని కులస్తులు ఇకనైనా మేలుకోవాలని భూమి పై, భుక్తికై, విముక్తికై, కుల సంక్షేమం అభివృద్ధి కొరకు ఏజెన్సీ నేతకాని కులస్తులను ఏజెన్సీ వాసులుగా గుర్తించి, ఏజెన్సీ హక్కులు ఏజెన్సివ్నేతకాని కులానికి అమలు చేసే వరకు ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ హక్కులు సాధించేదాక విశ్రమించేది లేదని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మాకు ఏజెన్సీ హక్కులు కల్పించుకుంటే అవసరమైతే త్వరలో సెక్రటేరియట్ ముట్టడిస్తామని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, దుర్గం శేఖర్ గార్లు మాట్లాడుతూ మా ఏజెన్సీ నేతకాని కులస్తులను ఏజెన్సీ వాసులుగా గుర్తించక పోతే, ఏజెన్సీ హక్కులు కల్పించుకుంటే రాబోయే మా భవిష్యత్తు తరం అంధకారంలోకి వెళ్ళే పరిస్థితి ఉందని కావునా మా ఏజెన్సీ నేతకాని కులస్తులను ఏజెన్సీ వాసులుగా గుర్తించి, ఏజెన్సీ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడారం సమ్మక్క సారమ్మల తల్లుల జాతరకు మొట్ట మొదటి సారే చీర స్వయంగా మా కులస్తులు నేసి ఆరోజుల్లో ఇచ్చేవారని అన్నారు. అలాగే దుర్గం శేఖర్ నేతకాని గారు ఏజెన్సీ నేతకాని బ్రతుకు చిత్రం పై, పడుతున్న బాధలపై, సాధించుకునే హక్కులపై పాట పాడి అందరినీ అలరించారు.

అలాగే సీనియర్ నాయకులు దుర్గం సమ్మయ్య , గాంధెర్ల నిత్యానందం, జనగాం లక్ష్మణ్, జనగాం వీరస్వామి, సెగ్గం రమణా కర్, గోగు వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ మన ఏజెన్సీ నేతకాని కులానికి ఏజెన్సీ వాసులుగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించేదాకా, ఏజెన్సీ హక్కుల సాధనే మన ఏకైక ఎజెండా గా ముందుకు సాగాలని, ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలునిచ్చారు. ఇట్టి సమావేశంలో ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు, గోమాస మధుకర్, జాడి రాజు, జాడి బానయ్య, సెగ్గం రమణా కర్, దుర్గం సడవాలి, కొండగుర్ల లక్మయ్య, అంతరంగం సారయ్య, దుర్గం సమ్మయ్య, జనగాం పెంటయ్య, జనగాం వీరస్వామి, గాందేర్ల కృష్ణ, గాంధెర్ల నిత్యానందం, గోగు సుధాకర్, దుర్గం లక్ష్మయ్య, గాందేర్ల సారయ్య, గోగు సునీల్, జనగాం లక్ష్మణ్, దుర్గం మురళి, జాడి రాములు, సునారి వెంకటేశ్వర్లు, జాడి రాములు, జాడి సాంబయ్య, జాడి మూగన్న , జాడి రమేష్, జాడి మురళి, లాటుకూరి క్రాంతికుమార్, దుర్గం సునీల్, జనగాం రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలసిన బీడీ టేకేదార్ల సంఘము



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్ )

పిఎఫ్ తో సంబంధం లేకుండా బీడీలు చుట్టే కార్మికులందరికీ పెన్షన్, 2014నుంచి ఉన్న పీ ఎఫ్ ను కటఫ్ తేదీ ఎత్తివేత, అర్హులైన బీడీ కార్మికులకు రు. 4000పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, కార్మిక పిల్లలకు వేతనాలు తదితర అంశాల తో కూడిన వినతిపత్రం ను రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కీ ముస్తాబాద్ కు చెందిన తెలంగాణ బీడీ టేకేదారుల సంక్షేమ సంఘము అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టేకేదార్లు, కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్ర ధర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గోల్కొండ హొటల్ లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి వినతిపత్రం అందచేశారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారని, తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించామని డిసెంబర్ చివరి నాటికీ బీడీ కార్మికుల పెన్షన్ పెంచే నిర్ణయం తీసుకుంటుందని, బీడీ కార్మికుల అందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరునాగరి రంగయ్య కొంక రాజు యాడరపు రాజు, మడి పడిగే శంకర్, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609